## కబ్జాదారులను అడ్డుకున్న గ్రామస్తులు



ప్రజాపక్షం/గొల్లపల్లి:ప్రభుత్వభూమికి హద్దులు ఏర్పాటు చేసుకుని కబ్జాకు యత్నించటంతో గ్రామస్తులంతా కలిసి అడ్డుకున్నారు. జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలంలోని ఇబ్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి తిరుపతి అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేశాడు. గ్రామప్రజలు అడ్డుకొని మండల తహశీల్దార్ కు ప్రభుత్వ భూమి కాపాడాలంటూ తాహసిల్దారు కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 38 లో రెండు ఎకరాల పట్టా ఉందంటూ హద్దురాలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా చేయ దానికి ప్రయత్నించాడని గ్రామస్తులు ఆరోపించారు.అట్టి భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని గ్రామస్తులు, రైతులు తెలిపారు. గ్రామస్తులంతా కలిసి హద్దురాల్లను తొలగించారు. భూమిని తహసిల్దార్ వరదన్ పరిశీలించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ వరదన్ హెచ్చరించారు.

# అంగన్‌వాడీల వెతలు తీర్చరేమి?

**ఏఐటియుసి ఆధ్వర్యంలో**

**అడిషనల్ కలెక్టర్‌కు వినతి**



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.రజిత, డి.రజితలు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు 18 వేల రూపాయల వేతనం చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని గత జులై నెలలో రిటైర్ అయిన వారికి రెండు లక్షలు టీచర్‌కు, లక్ష రూపాయలు ఆయాకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు వాటిని చెల్లించకపోగా కనీసం ఆసరా పెన్షన్ సైతం అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. పాఠశాలలో సమానంగా వేసవి సెలవులకు ప్రత్యేక జీవోను తీసుకురావాలని అనేక యాప్‌లను రద్దు చేసి ఒక యాప్ కిందకే తీసుకురావాలని, నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని, పోషణ్ ట్రాకర్ ఇన్సెంటివ్‌లు అందరికీ సమానంగా చెల్లించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్దిదారులకు ఫీడింగ్ ఇచ్చే సమయంలో ఫేస్ క్యాప్చర్ చేయమని ఆదేశాలున్నాయని, ఫోన్లు సరిగా పనిచేయక పోవడం మూలాన లబ్దిదారుల ఫేసు క్యాప్చర్ కావడం లేదని, తక్షణమే ఫేస్ క్యాప్చర్ ఆప్షన్ తీసేయాలన్నారు. మొబైల్ యాప్‌లో ప్రతిదానికి ఆధార్ లింకు అడుగుతున్నారని, దీంతో ఓటిపి చెప్పడానికి లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని,ఆధార్‌లింకు,ఓటిపిరద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీ లబ్దిదారులకు ఇచ్చే పసుపుకారం,పోపుగింజలు, కందిపప్పు నాణ్యత లోపిస్తున్నాయని, నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. సెంటర్ అద్దెలు నెలల తరబడి బకాయిలు ఉండడం వల్ల యజమానులు అంగన్‌వాడీ కేంద్రాలు ఖాళీ చేయమని డిమాండ్ చేస్తున్నారని, తక్షణమే సెంటర్ కిరాయిలు ప్రతి నెల చెల్లించాలన్నారు. వాలంటరీ రిటైర్ అవుతామన్న వారికి అవకాశం ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు పన్యాలఅనురాధ, ప్రధాన కార్యదర్శి ఎ.రజిత, జిల్లా నాయకురాలు ధనలక్ష్మి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : శ్రీరామనవమి నాడు కన్నుల పండగగా జరిగే భద్రాచల రామయ్య కళ్యాణానికి రాష్ట్రం నుండి 250 కిలోల కోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ గ్రామాన శ్రీకారం చుట్టింది. గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ, అందులో భాగంగా మంళవారం నగరంలోని కోటగల్లీ లోని జైర్‌కోట్ హనుమాన్ మందిరంలో వందకు పైగా భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లకు ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. మైసమ్మ భజన మండలి, జైర్‌కోట్ భజన మండలి, మల్లికార్జున భజన మండలి విజయగణపతి భజన మండలి పాల్గొని 4 గంటల పాటు భజనను ఆలపించారు.

## మజ్దూర్ పోస్టులు భర్తీ చేయాలి

**ఎఐటియుసి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ**

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియుసి) ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్‌కె 5 గనిని సందర్శించి కార్మికుల సమస్యలను పరిశీలించిన ఆయన గత సంవత్సరం యాజమాన్యం 108 సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ, అందులో కొంతమంది కార్మికులు బేసిక్ తగ్గిందని పాత కేటగిరీల్లోకి వెళ్లారని, దీంతో ఖాళీలు ఏర్పడ్డాయని వివరించారు. ఈ ఏడాది ఏర్పడిన ఖాళీలను కూడా వెంటనే భర్తీ చేయాలని, ఇటీవల యాజమాన్యం శ్రీరాంపూర్ ఓసిలో డిప్యూటేషన్ కోసం 30 మంది కార్మికులను తీసుకుంటామని ప్రకటించిందని అయితే డిప్యూటేషన్ విధానాన్ని కొనసాగించకుండా ఖాళీలను సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలని సూచించారు. డిప్యూటేషన్ వల్ల అవకతవకలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, గొల్లపల్లి రామచందర్, ఫిట్ కార్యదర్శి గుడిగంటి నరసింగా రావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి ఆఫ్రోజ్ ఖాన్, ట్రేడ్స్ మేన్స్ నాయకులు సురేష్, సత్తిరెడ్డి, జిపి రావు, భోగమధునయ్య, శ్రీకాంత్, జడల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## స్వీపర్ల జీతాలు ఖాతాల్లో వేయాలి



ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, స్కావెంజర్స్ వేతనాలు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాల్లోనే జమ చేయాలనిప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్, స్కావెంజర్స్ యూనియన్ ఏఐటియూసి అనుబంధ సంస్థ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని గదులను మరుగుదొడ్లను శుభ్రపరుస్తున్న స్వీపర్స్, స్కావెంజర్స్‌కు ఆరునెలల నుండి జీతాలు రాక అప్పులపాలయ్యామన్నారు. ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారిరాములు, యూనియన్ జిల్లా కోకన్వీనర్ నర్సయ్య, హరిణి, శోభ, శ్యామల, బాల లక్ష్మి, ఎల్లయ్య,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ అభివృద్ధి పనుల పరిశీలన



ప్రజాపక్షం/ఖానాపూర్: మస్కాపూర్ గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను మండల ప్రత్యేక అధికారి(సిపిఓ) జీవరత్నం,ఎంపీడీవో సునీత,ఎంపీఓ రత్నాకర్ రావు పరిశీలించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీసీ రహదారులు, సైడ్ డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులను సమీక్షించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడం,ఎంత ముఖ్యమో వివరించారు.అనంతరం, మస్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సందర్శించి,ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.అధికారులతో పాటు గ్రామస్థులతో సమావేశమైన సిపిఓ జీవరత్నం,ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) పై అవగాహన కల్పించారు.31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని,ప్రస్తుతం 25 శాతం తక్కువ చెల్లించాల్సిన అవకాశం ఉండటంతో ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఎస్సీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం అభినందనీయం

**ప్రజాపక్షం/సారంగపూర్‌:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి ఎస్సీ రిజర్వేషన్లను అసెంబ్లీలో ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూడూరి శోభన్, ప్రధాన కార్యదర్శి సాతారాజు లక్ష్మీరాజం అన్నారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కళ నెరవేరడం వల్ల దళితుల భవిష్యత్తు బాగుపడుతుందని దీంతో ప్రభుత్వానికి ఎప్పటికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపెల్లి రాజయ్య, నవదీప్ , బదనపల్లి శంకర్, నలువాల బుజ్జయ్య, ప్రవీణ్ , నితీన్, శాతరాజ్, ధర్మయ్య, రాజయ్య, ఆదిత్య, నవదీప్, మల్లేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## నవోదయ పరీక్షలో 10మంది ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/బీర్‌పూర్‌:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో శ్రీరామ మాడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు నవోదయ పోటీ పరీక్షల్లో 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ మేనేజ్‌మెంట్ కొలుముల రమణ అభినందించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలో చదివి నవోదయలో సీటు సంపాదించడం చాలా సంతోషం అన్నారు.

## మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** వ్యవసాయ యాంత్రికరణకు 2024– 2025 సంవత్సరం గాను మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని ముత్తారం మండలం వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ కింద సబ్సిడీపై బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ ,పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ విడర్ రోటవేటర్, కల్టివేటర్లు లు (మహిళా రైతులకు) అందుబాటులో ఉన్నాయని దీనికి సంబం ధించి సమీప మండల వ్యవసాయ అధికారుల దగ్గర దరఖాస్తు చేయాలని తెలిపారు.

## నాయి బ్రహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నాయి బ్రహ్మణ సేవా సంఘ భవనంలో మంగళవారం మండల నాయి బ్రహ్మణ సంఘ సభ్యులు సమావేశం అయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాయి బ్రహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడిగా వర్షకొండ గ్రామానికి చెందిన సమ్మెట రాజేష్, ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన పసునూరి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా, గోధురు గ్రామానికి చెందిన రాచకొండ రవి ఉపాధ్యక్షుడిగా,కోమటికొండాపూర్ గ్రామానికి చెందిన వెల్లుల్ల రమేష్ కోశాధికారిగా, అమ్మక్కపేట గ్రామానికి చెందిన చింతకుంట రాజ గంగారాం గౌరవ అధ్యక్షుడిగా మండల నాయి బ్రహ్మణ సేవా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సమ్మెట హన్మండ్లు, ఆషాఢపు శోభన్, సమ్మెట శ్రీనివాస్, మిరుదొడ్డి రవి, చింతకుంట భూమన్నలను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నిలిపిన కెసిఆర్‌ను దొంగనోట్లు ముద్రించాడని చేసిన ఆరోపణలు ఖండిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కరీంనగర్ పట్టణ ఏసిపికి ఫిర్యాదు చేయడం జరిగిందని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ దేశ ప్రజలకు సేవ చేసేదేమీ లేక చిల్లర మల్లర మాటలతోనే కాలయాపన చేసి పదవీకాలం వెళ్లదీసేలా వ్యవహరిస్తున్నాడన్నారు. కొన్నాళ్లు మతం పేరుతో రాజకీయం చేశాడని, ప్రస్తుతం ఒక అడుగు ముందుకేసి తెలంగాణ రాష్ట్ర ప్రధాత కెసిఆర్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. చిల్లర మల్లర మాటలతో కరీంనగర్ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే కరీంనగర్ ప్రజలు తిరస్కరిస్తారని గుర్తుంచుకోవాలన్నారు. కార్పోరేటర్‌గా సైతం గెలవకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్, నగర బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు బొంకూరి మోహన్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఆరె రవి గౌడ్, వొద్నాల రాజు, అఫ్రోజ్, సందీప్ వర్మ, కిరణ్ గౌడ్, అజయ్, సోహెల్, అన్వేష్ తదితరులున్నారు.

## వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని చెర్లపల్లి (ఆర్) గ్రామంలో వరద కాలువకు బిగించిన 9 వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ వైర్లను సోమవారం అర్ధరాత్రి దొంగలు కత్తిరించుకుపోయారు. మరుసటి రోజు ఉదయం పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గమనించారు. సబ్ మెర్సిబుల్ మోటారు నుంచి మెయిన్ బోర్డు వరకు ఉండే కేబుల్ వైర్లు కట్ చేసి ఉండటాన్ని రైతులు గమనించి మెయిన్ బోర్డు వద్దకు వెళ్లి చూడగా మెయిన్ బోర్డును పగలగొట్టి దానిలోని ఫ్యూజ్‌లను తీసి పగలగొట్టి ఉండటాన్ని గమనించిన రైతులు ఆందోళన చెందారు. మొత్తం 9 మోటార్ల వరకు వైర్లను దొంగిలించినట్లు బాధిత రైతులు జవ్వాజి శ్యాం, బూరుగు ప్రభాకర్, ఎట్టెపు అజయ్, కూస రామస్వామి, అమిరిశెట్టి గోపాల్, పుల్కం తిరుపతి, అమిరిశెట్టి మాదన్న, కుటం మహేందర్, పుల్కం మల్లయ్య తదితరులు తెలిపారు. ఒక్కో మోటారు వద్ద 30 మీటర్ల కేబుల్ వైరు కట్ చేశారని, రూ.6వేలు ఖర్చు చేసి కేబుల్ వైరు కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాలుగు సార్లు కేబుల్ వైర్లు కట్ చేశారని, ఇది ఐదోసారి అని రైతులు పేర్కొన్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో గట్టి నిఘాపెట్టి దొంగలను పట్టుకుని కేబుల్ వైర్ల చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

## సింగరేణి రిటైర్డు ఉద్యోగులకు ఏరియర్స్ చెల్లింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** సింగరేణి లో 11వ వేజ్ బోర్డు కాలపరిమితి లో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు, కార్మికులకు సంబంధించిన సవరించిన పెన్షన్‌ను మరియు ఏరియర్స్ చెల్లింపుకు ఏఐటియుసి కృషితో సి.ఎం.పి.ఎఫ్ అధికారులు చర్యలు తీసుకున్నారుని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఏఐటియుసి కృషి ఫలితంగా 11వ వేజ్ బోర్డులో పదవీ విరమణ పొందిన కార్మికులకు పెన్షన్ సవరణ మరియు ఏరియర్స్ చెల్లింపులు చేయాలనే ఆలోచనతో పలు దఫాలుగా సింగరేణి యాజమాన్యం తో పాటు గోదావరిఖని సీఎంపిఎఫ్ కమిషనర్ మరియు ధన్బాద్ లో ఉన్న కమీషనర్ లతో కూడా రిప్రెజెంటేషన్ జరిపిన ఫలితంగా ఎట్టకేలకు ఫైల్ క్లియర్ అయిందని వారు తెలిపారు. పాత కొత్త పెన్షన్లకు సంబంధించిన వ్యత్యాసం మరియు ఏరియర్స్ కు సంబంధించి కూడా నిర్ణయం తీసుకుంటూ అమలు కై ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా దాదాపు 3000 మందికి సంబంధించిన 11వ వేజ్ బోర్డు రిటైర్మెంట్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్ మరియు ఏరియర్స్ సంబంధించి పెండింగ్ లో ఉన్నటువంటి విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చించి పరిష్కరించిన ఘనత ఏఐటీయూసి కే దక్కుతుందని వారన్నారు. సవరించిన పెన్షన్ ను ఎప్రిల్ నుంచి చెల్లించేందుకు సి.ఎం.పి.ఎఫ్ అధికారులు చర్యలు చేపట్టారని, అదేవిధంగా సవరించిన పెన్షన్ ఏరియర్స్ కూడా చెల్లించాలని సి.ఎం.పి.ఎఫ్ అధికారుల ను కోరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎవరి కోసమైనా వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎల్లవేళలా పోరాడుతుందని వారు తెలిపారు.

## ఎన్‌టిపిసి యాజమాన్యం తీరు మార్చుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఎన్టిపిసి లో మంగళవారం ఉదయం కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలపై గెట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ గేట్ మీటింగ్ కు ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక్ హరి, బి ఎం ఎస్ నాయకులు టి శ్రీనివాస్.లు మాట్లాడుతూ ఎన్టిపిసి లో కార్మికుల సమస్యలు పరిష్కారం గురించి గెట్ మీటింగ్ లో కార్మికుల అభిప్రాయాలు సేకరించడానికి ఆనవాయితీగా వచ్చే గేట్ మీటింగ్ లో ఎన్టిపిసి యాజమాన్యం ఆంక్షలు పెట్టడం జేఏసీ కార్మిక నాయకులను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టుకోవడం చూస్తుంటే బ్రిటిష్ పరిపాలనను మైమరపిస్తుందని అన్నారు. ఎన్ టి పి సి యాజమాన్యం సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని మర్చిపోయిందని డిపెండెంట్ ఎంప్లాయ్ కి అలవెన్స్ కటింగ్ చేస్తున్నారని 60 సంవత్సరాలు రాకుండానే తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని,కొత్తగా నిర్మాణం అవుతున్న కంపెనీలో పనులు బ్రోకర్ల ద్వారాఅమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది కార్మిక విద్రోహ చర్య అని అన్నారు.ఎన్టిపిసి యాజమాన్యం కార్మికుల అంగీకరించి చేసిన అగ్రిమెంట్లనుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. జెఏసి అన్ని కార్మిక సంఘాలు విచ్చినం కాకుండా ఐక్యంగా ఎన్టిపిసి యాజమాన్యంతో రావాల్సిన హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్, కార్మిక నాయకుడు శనిగల శ్రీనివాస్, ఎన్టిపిసి క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డపాక లక్ష్మ ణ్,ఎం శంకర్‌ఉన్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేత



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో స్కావెంజర్ గా పనిచేస్తున్న నిరుపేద మహిళ కూతురి పెళ్లి కి ఏఐటియుసి ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్ , ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో కార్మికుల నుంచి బియ్యం మరియు ఆయిల్ క్యాన్లు, ఇతర నిత్యావసర వస్తువులు సేకరించి విరాళంగా ఇవ్వడం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ఓసిపి 5 నాయకులు చందా తిరుపతి ఎడవల్లి రాజిరెడ్డి, ఉదయభాను, రాయుడు శ్రీనివాస్, సామల సత్యనారాయణ, భక్తి శ్రీనివాస్, వెంకటస్వామి, సోమ నర్సయ్య , పిడుగు శ్రీనివాస్ , సమ్మయ్య, సురేష్, రాజేంద్రప్రసాద్ నర్మదా, అశోక్, హుస్సేన్, అన్ని కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల మధ్య మిత్రత్వం కోసమే..

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** పిఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీర్నపల్లిలో చదువుతున్న 3,4 మరియు 5వ తరగతి విద్యార్థుల ''ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్'' కార్యక్రమంలో భాగంగా మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం ఉదయలక్ష్మి తెలిపారు. మరిమడ్ల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయబృందం మరియు విద్యార్థులు తమ పాఠశాల సంస్కృతి, విద్యావిధానాలను పరిచయం చేశారని, అలాగే పాఠశాలలో ఉన్న ల్యాబ్, ప్రయోగశాల, గ్రంథాలయం, మ్యూజిక్ రూమ్, జిమ్, ఆటమైదానం మొదలగు వాటిని పరిశీలించారని అన్నారు. ఈ సందర్శన వలన రెండు పాఠశాలల మధ్య మిత్రత్వాన్ని పెంపొందించడమే కాక, విద్యార్థులకు ఎన్నో నూతన విషయాలను నేర్చుకోవడానికి మరియు సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి దోహపడిందని పేర్కొన్నారు. ఇఎంఆర్ఎస్ మరిమడ్ల ప్రిన్సిపల్ రామ్ సూరత్ యాదవ్ తోపాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింబయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ముత్యంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యుడు ఉదయగిరి లింబయ్య మృతి చాలా బాధాకరమని సింగిల్ విండో చైర్మన్ తక్కళ్ల నరేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సొసైటీ కార్యాలయంలో లింబయ్య చిత్రపటానికి నివాళి అర్పించారు.సొసైటీ సిఈవో రమేష్, వైస్ చైర్మన్ రాజేందర్, పాలకవర్గ సభ్యులు వాకిటి భూమారెడ్డి, ఎల్లేటి వెంకట్ రెడ్డి, రాజ నర్సయ్య, ముత్యం రెడ్డి, రాజారెడ్డి, విజయ్ రవికుమార్, గంగాధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బండారం బయటపెడతాం..

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** బిఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవిని అడ్డం పెట్టుకుని బిఆర్ఎస్ నాయకుడు దేవ మల్లయ్య ఎన్నో అక్రమాలను చేశాడని అక్రమాలన్నింటిని వెలికి తీసి బండారాన్ని బయటపెడతామని మల్లాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ గోండ రాజేందర్ అన్నారు.మంగళవారంవిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గొర్రెల షెడ్డు నిర్మాణం అక్రమమని, అధికారులు ధృవీకరించి కోర్టు ఆదేశాలతో తొలగించారన్నారు. చెర్ల సతీష్, మల్లయ్య, ఏఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, బండారి రమేష్, మాట్ల సోమయ్య తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతామన్న హామీ ఏమైంది?

## ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధిః ప్రభుత్వం మంజూరు చేసిన ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్ తరలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా ప్రజలకు, విద్యార్థి యువతకు క్షమాపణ చెప్పాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాల కేటాయించడం విద్యార్థి లోకానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాకు పూర్తిగా ద్రోహం చేసినట్లుగా స్పష్టమవుతోందన్నారు. కరీంనగర్ కేంద్రంగా వివిధ జిల్లాలైన మంచిర్యాల, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో నుంచి ప్రొఫెషనల్ కోర్సులకై వచ్చి కరీంనగర్ ఇంజనీరింగ్ విద్యల్లో ప్రైవేట్ కళాశాలల్లో వేలాదిగా చదువుకుంటున్నారని తెలిపారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు సరిపడా ఉన్నప్పటికీ ప్రభుత్వ కళాశాల లేనందున విద్యార్థులు తప్పనిసరి ప్రైవేట్ కళాశాలలో చేరుతున్నారన్నారు. కన్వీనర్ కోటా కింద సీటు వచ్చినప్పటికీ మేనేజ్‌మెంట్ డబ్బులు చెల్లించాలని విద్యార్థుల నుంచి ముక్కుపిండిగా వసూళ్లు చేస్తుండగా అప్పులు చేసి ఫీజులు కడుతున్నారన్నారు. కరీంనగర్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అవుతుందని కోటి ఆశలతో విద్యార్థులు, యువత జిల్లా ప్రజలు ఎదురుచూస్తుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ గద్దలాగా వచ్చి ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్ తన్నుకుపోయారన్నారు. తన రాజకీయ స్వార్థం కోసం మాత్రమే ఆయన నియోజకవర్గానికి కేటాయించుకున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఎంతో అవసరమున్న నేపథ్యంలో హుస్నాబాద్‌కు కేటాయించుకోవడం పూర్తిగా కరీంనగర్ జిల్లా విద్యార్థులను విస్మరించినట్లేనని, ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కరీంనగర్ కేంద్రంగా వివిధ జిల్లాల నుంచి ఇక్కడ వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను యూటర్న్ తీసుకుని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్‌లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి యువతను కలుపుకుని పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## కరీంనగర్ కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ జిల్లాకు మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలను పొన్నం ప్రభాకర్ తన శాసనసభ నియోజకవర్గంలోని హుస్నాబాద్‌కు తరలించడం పట్ల సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు విచారం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో ఉన్న శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మిస్తే కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేదన్నారు. తాను జన్మనిచ్చిన ప్రాంతంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ రావడం పొన్నంకు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న అన్ని జిల్లాల్లో ఇంజనీరింగ్ కళాశాలలున్నాయని కరీంనగర్ నగర కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్య హబ్‌గా కరీంనగర్ మారుతుందని పొన్నం ప్రభాకర్ తన వ్యక్తిగత స్వార్థం కోసం కరీంనగర్ కాకుండా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నెలకొల్పడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ నుంచి హుస్నాబాద్ వెళ్లేదారిలో నిర్మించిన ప్రజలు సంతోషించే వారని, కానీ తన ఇష్టారాజ్యంగా ఎక్కడో మారుమూల ప్రాంతంలో నిర్మిస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. వెంటనే ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ జిల్లాలో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం / రుద్రంగి ః రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పదాల శ్యాం అనే వ్యక్తి గల వారం రోజుల క్రితం ఆటో బోల్తా పడిన ఘటనలో తీవ్రగాయాలపాలై మంచానికే పరిమితం అయిన విషయం తెలుసుకున్న పద్మశాలీ సంఘం సభ్యులు 61వేల రూ.ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పదాల శ్యాం తమ పద్మశాలీ సంఘ సభ్యుడైన శ్యాం వాళ్లది నిరుపేద కుటుంబం కావడంతో పద్మశాలీసంఘం తరుపున ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. శ్యాం కుటుంబానికి పద్మశాలీ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్టు బహిష్కరణ



ప్రజాపక్షం / హుజూరాబాద్ ః హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్‌ను పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించి దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, న్యాయవాదులు భగవాన్ రెడ్డి, విజయారెడ్డి, ముక్కెర రాజు, శ్రీధర్ బాబు, లక్ష్మణమూర్తి, బత్తుల తిరుపతి, విక్రమ్, ముచ్చదివ్య, భానుకిరణ్, హరికిషన్, రాజేష్, అనిల్, రవి, కళ్యాణ్, శ్రావణ్, జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పన



## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా టోకేన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలి

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ః యాసంగి సీజన్ నందు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో తహశీల్దార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై సలహాలు అందించాలని, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల టోకెన్ విధానంలో ప్రణాళిక ప్రకారం పంట కోతలు జరిగేలా చూడాలని అన్నారు. రైతులంతా ఒకేసారి ధాన్యం తీసుకువచ్చి ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకుని రావాలో షెడ్యూల్ రుపొందించి రైతులకు సమాచారం అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై పిర్యాదుల నమోదుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక నెంబర్ కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డీఎం మార్కెటింగ్ ప్రకాష్, డిసివో రామకృష్ణ, వ్యవసాయ అధికారి రామారావు, తూనికలు కొలతల అధికారి రూపేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సిందే



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ ః ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పెద్దపల్లి మండలంలో రైతుల వరి మరియు మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టపోవడం జరిగినదని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం రోజు న స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ వినతిపత్రం అందజేసిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా ఆరుకాలం కష్టపడి పండించిన రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిలించిందని ,ఈ వడగండ్ల వర్షం వల్ల వేల ఎకరాల మొక్కజొన్న గాలివానకు పూర్తిగా పడిపోయి దెబ్బ తినడమే కాకుండా రాళ్ల వర్షంతో వరి పొలాల్లో వరి గొలుసులకు ఒక్క వరి గింజ కూడా లేకుండా రాలిపోవడం జరిగిందని ,పెట్టుబడి పెట్టి వరి మరియు మొక్కజొన్న సాగు చేస్తే పంట చేతికి అందే సమయానికి అకాల వర్షం వల్ల పూర్తిగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతంగం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వ్యవసాయ అధికారులతో ప్రతి గ్రామ గ్రామాన సర్వే చేయించి వడగండ్ల వర్షం వళ్ళ నష్టపోయిన రైతులకు మొక్కజొన్న మరియు వరికి ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సారెస్పీ డి 83 మరియు డి 86 కెనాల్ ల క్రింద లక్షల ఎకరాలు పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో సాగు చేయడం జరుగుతుందని ఎస్సారెస్పీ జిల్లా అధికారులను సంప్రదించగా వారి గైడెన్స్ ప్రకారం గంటలకు ఒకతడి మాత్రమే నీటిని ఇస్తామని, కాని ఒక తడి మాత్రమే ఇస్తే పంటలను ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని, అదనంగా ఇంకొకసారి కూడా నీరు ఇచ్చి పంటలను కాపాడాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, టౌన్ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, తంగడ రాజేశ్వర్ రావు, వొల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేంద్రప్రసాద్, సబ్బు మల్లయ్య, గాదాసి సతీష్, కుక్క అంజి మధు, శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న జాబ్ మేళా

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ ః జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 27న గురువారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థలో 50 ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్టు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్ ట్రైనింగ్ ఫార్మసిస్ట్ పోస్టులకు బీఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా , ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్ట్ లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 27న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట ః ఆశావర్కర్ల జీతాలు పెంచాలని,ఉద్యోగభద్రత కల్పించాలని రాచర్ల గొల్లపల్లిబొప్పాపూర్‌లో ఆశాలు తమ నిరసన వ్యక్తంచేశారు.మంగళవారం గొల్లపల్లి కేంద్రం వద్ద మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి ప్రయత్రంలో ఆశాలను ఎల్లారెడ్డిపేటలో ఆరుగురిని,నారాయణపూర్,గొల్లపల్లికి చెందిన ఇద్దరు ఆశాలను ముందస్తుగా పోలీసులు అరెస్టులు చేశారన్నారు.శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించి తమనిరసన తెలిపారు.తమగోడును ప్రజాప్రభుత్వం పట్టించుకుని న్యాయం చేయాలన్నారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సునంద,శోభ,శ్రవంతి,రజిత,లత,కవిత,సరిత,వసంత,సునిత,లక్ష్మి ,జ్యోతి,లావణ్య,పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్‌పై నిఘా ఉంచాలి

ప్రజాపక్షం / కోనరావుపేట ః రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు, స్టేషన్ పరిదిలో నమోదు అవుతున్న నమోదైనా కేసుల వివరాలు స్టేషన్ రికార్డులు పరిశీలించి, పెండింగ్ కేసులపై ఆరా తీసి త్వరితగిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను, హిస్టరీ షీటర్స్‌లను అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచుతూ తనిఖీ చేయాలని, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు, యువతకు సైబర్ నేరాలపై అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజాపిర్యాదులో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విదులు అడిగి తెలుసుకుని బ్లూ కోట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కు తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ట్రైనీ ఎస్సై రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/దిలావర్పూర్;**దిలావర్పూర్ మండల తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎజాజ్ అహ్మద్ ఖాన్ ను మంగళవారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా తాజామాజీ సర్పంచులు వీరేష్ కుమార్,అచ్చుత్ రావు,విక్రమ్,పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి,శైలేశ్వర్,గంగారెడ్డి,బోజారామ్ పటేల్ ,నర్సయ్య,రాంరెడ్డి,నర్సారెడ్డి,హరీష్ లు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### అధ్యక్షురాలు సుజాత

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గాంధీ పార్కులో గల గాంధీ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షురాలుసుజాత మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆశా కార్యకర్తలు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని,పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బైంసాలో జిల్లా ఎస్‌పి డాక్టర్ జి.జానకి షర్మిల..



**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో రేపు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల బైంసా క్యాంపు ఆఫీస్‌లో ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారని ఎస్‌పి కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.జిల్లా భరోసా సిబ్బంది.కూడా అందుబాటులో ఉంటారని .బైంసా సబ్ డివిజన్‌లో ఉన్నటువంటి ఫిర్యాదు దారులు ఎస్‌పి కి నేరుగా ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.

## స్పందన జాయింట్ గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి..



**ప్రజాపక్షం/నర్సాపూర్(జి):**రెవెన్యూ, పోలీసు అధికారులు కలిసి ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న స్పందన జాయింట్ గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ జి ఎమ్మార్వో శ్రీనివాస్ అన్నారు .మండల కార్యాలయంలో స్థానిక ఎస్ఐ సాయి కిరణ్‌తో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు.ప్రజలు తమ సమస్యలను డ్రీవెన్స్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. డిప్యూటీఎమ్మార్వోవాహీద్‌తదితరులున్నా రు.

# పేదల గుడిసెలను తొలగిస్తున్న అటవీ అధికారులు..

### కొనసాగుతున్న 2వ రోజు ధర్నా...



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభత్వం పేదలను ఇబ్బంది పెట్టవద్దని చెబుతూ ఉంటే ఖానాపూర్ ఫారెస్ట్ అధికారులు ఒక పేద గుడిసెను తొలగించడం ఏమిటి అని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి జే.రాజు ప్రశ్నించారు.కలెక్టర్ కార్యలయం ముందు మంగళవారం కి రెండు రోజులుగా చేస్తున్న ధర్నాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2005 అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని,దేశ వ్యాప్తంగా అటవీ భూములు సాగు చేస్తున్న పేద ప్రజలందరికీ హక్కులు కల్పించామని,పేద ప్రజల జోలికి వెళ్లొద్దని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క చెబుతుంటే స్థానిక ఫారెస్ట్ అధికారులు మాత్రం పేద ప్రజలపై గుడిసెలు కూల్చడం ఎంత వరకు సబబు అని వారు ప్రశ్నించారు.తరాలుగా అటవీ భూమిలో 40కుటుంబాలు జీవిస్తూ ఉంటే,ఒక్క కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని గుడిసెను కూల్చడం దారుణమని అన్నారు.ఇది భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాలరాయడమేనని గుర్తు చేశారు.కలెక్టర్ ఈ సమస్యను పరిష్కారం చేసే వరకు,రోడ్డుమీద పడేసిన గోనే స్వామి,గోనె మల్లేశ్వరి కుటుంబాలు కలెక్టర్ కార్యాలయం ముందే తమ జీవితాన్ని సాగిస్తారని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బాధితులు గోనెస్వామి,గోనె మల్లీశ్వరి,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సునారికారి రాజేష్,జిల్లా నాయకులు గోపి నరసయ్య,డివిజన్ నాయకులు దుర్గం లింగన్న,గూట్ల ప్రసాద్ ,శేఖర్ ,శంకర్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ విలీన సభ

**ప్రజాపక్షం/బోధన్:**ఈ నెల 27వ తేదిన నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ పంచాయతీ వెళ్లిన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి దాల్ మల్కా పోశెట్టి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పోశెట్టి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి జనారోగ్యం కోసం పని చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందరికీ ఆరోగ్యం నినాదాన్ని వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని, ఇప్పటికే దేశంలో ప్రజలు అనేక భయంకర వ్యాధులతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రతలో సఫాయి కార్మికులు క్రియాశీలకంగా కృషి చేస్తున్నారన్నారు. కార్మికులకు ఉపాధి పద్ధతి లేక ఆర్థిక చేయూత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మెరుగైన జీవనం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ విలీన సభ డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామ అభివృద్ధి కమిటీ పంక్షన్ హాల్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్మికులు సకాలంలో హాజరై కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగవ రాణి, శంకరమ్మ, శోభ, లావణ్య,శ్రీను, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు ల్యాబ్ ద్వారా శిక్షణ

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :**చదువులో వెనుకబడ్డ విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపర్చేందుకు కృత్రిమ మేధ (ఎఐ) ల్యాబ్ దోహదం చేస్తుందని ఎంఆర్ఒ వెంకటేశ్వర్ రావు, ఎంపిడిఒ అల్బర్ట్ తెలిపారు. మంగళవారం పెంచికల్‌పేట్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చేడ్వాయిలో ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష, గణితంలో వెనుకబడిన 3, 4, 5వ తరగతి విద్యార్థుల కోసం ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని, విద్యార్థులు దీని ద్వారా అభ్యసనాన్ని మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. కృత్రిమ మేధ ఆధారిత బోధన విధానం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ టి. రమేష్‌బాబు, డిఇ భద్రయ్య, ప్రధానోపాధ్యాయులు అశోక్ చందర్, గౌతమ్, ఆర్ఐ రాజేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయులు టి. రాకేష్, ఎపిఒ కోనయ్య, పంచాయతీ కార్యదర్శులు విజయశ్రీ, రాకేష్, గ్రామస్తులు చౌదరి శ్రీనివాస్, సత్తయ్య, బండన్న, ఇస్మాయిల్, ఉత్తం బిశ్వాస్, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, తాజ్‌పాషా, యం. రాజకమలాకర్ రెడ్డి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.





## పరీక్షల్లో రాణించని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

### సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహించిన ఎండ్ లైన్ పరీక్షను సమీక్షించడానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సందర్శించారు. ఈ సందర్భన సందర్భంగా మిడ్ లైన్ పరీక్షలో బాగా రాణించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యా ఫలితాలను మెరుగు పర్చాలని, అలాగే ఇలాంటి పర్యవేక్షణ వల్ల విద్యార్థులకు మెరుగైన అభ్యాస పురోగతిని నిర్ధారించడంలో సహాయపడుతుందని సబ్ కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. సబ్ కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## నవోదయ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థి



**ప్రజాపక్షం/జన్నారం :**2025 సంవత్సరం 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలో జన్నారం మండలం మొర్రిగూడకు చెందిన రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల విద్యార్థి ఆర్. శివప్రసాద్ సీటు సాధించి ప్రతిభ చూపాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మ న్ ఎర్ర చంద్రశేఖర్ విద్యార్థి శివప్రసాద్‌ను అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అంకితభావంతో చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని, శివప్రసాద్ సాధించిన ఈ విజయంతో పాఠశాలకు గౌరవం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/దండేపల్లి :**లక్సెట్టిపేట పట్టణానికి చెందిన భూమి విష్ణువర్ధన్ (22) కడుపు నొప్పి భరించలేక దండేపల్లి మండలం గూడెం గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు అని దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దిన్ తెలిపారు. ఎస్ఐ, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత రెండు నెలలుగా విష్ణువర్ధన్ కడుపు నొప్పితో బాధపడుతూ మందులు వాడినా నయం కాకపోవడంతో సోమవారం మోటార్ సైకిల్‌పై గూడెం గోదావరి నది వద్దకు వచ్చాడు. అతని మోటార్ సైకిల్ అక్కడే ఉండగా, అతను కనిపించకపోవడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మంగళవారం గోదావరి నదిలో విష్ణువర్ధన్ శవమై తేలినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడు ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. విష్ణువర్ధన్ అన్న మణిదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వాసవి విద్యా సంస్థలలో గ్రాడ్యుయేషన్ డే...

**ప్రజాపక్షం/కుంటాల:**మండలంలోని కల్లూరు వాసవి విద్యాసంస్థలలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానకిరామ్ మాట్లాడుతూ..విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వాసవి హైస్కూల్ ప్రిన్సిపల్ సంతోష్ మాట్లాడుతూ..పట్టాలు అందుకుంటున్న ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని,విద్యార్థులు పాఠశాలలో ర్యాంకులు సాధించి విద్యా సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన సెల్‌ఫోన్లను ఇచ్చిన ఎస్ఐ



**ప్రజాపక్షం/మోర్తాడ్;**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగోట్టుకున్న సెల్‌ఫోన్లను ఐఆర్‌టీసీ పోర్ట్ ద్వారా వెతికి పట్టుకొని పోగోట్టుకున్న నలుగురు వ్యక్తులకు ఆ సెల్‌ఫోన్లను మంగళవారం మోర్తాడ్ పోలీస్‌స్టేషన్లలో మోర్తాడ్ ఎస్ఐ సెల్‌ఫోన్లను పోగోట్టుకున్న వ్యక్తులకు అందచేశారు.

## మోర్తాడ్‌లో అదృశ్యమైన మహిళ



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో తక్కురివాడ వీధిలో ఉంటున్న అంబాపూర్ గ్రామం రుద్రూర్ మండలానికి చె ందిన మూడ లలిత(40) అదృశ్యమైంది. ఈ నెల 21వ తేదిన ఇంటి నుంచి బయటకు వె ళ్లి తిరిగి రాలేదు, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త గిర్మయ్య ఫిర్యాదు మేరకే మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.విక్రమ్ తెలిపారు.

## 26 లోపు దరఖాస్తులు సమర్పించాలి..



**ప్రజాపక్షం/నర్సాపూర్ జి:**నర్సాపూర్ జి మండలంలోని క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాలలోని మహిళా రైతులు ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లు,మంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎఇఒరామచంద్రనాయక్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మహిళా రైతుల కోసం ప్రభుత్వం బ్యాటరీ,మాన్యువల్ స్ప్రేయర్లు,పవర్ స్ప్రేయ ర్, రొటేటర్ లాంటి పరికరాలను సబ్సిడీపై మంజూరు చేసిందన్నారు.ఆసక్తిగల మహిళా రైతులు తగిన ధ్రువీకరణ పత్రాలతో మార్చి 26 లోపు దరఖాస్తుల సమర్పించాలని ఆయన కోరారు.

# అందరికీ బోనస్ ఇవ్వాలని తీర్మానం



**ప్రజాపక్షం/మోర్తాడ్:**కేంద్రాల్లో ధాన్యం అమ్మిన అందరూ రైతులకు రూ.500 బోనస్ కు ఇవ్వాలని మహాజన సమావేశంలో అందరూ కలిసి తీర్మానించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మోర్తాడ్ సోసైటీ ఆవరణలో చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం వరి ధాన్యంకొనుగోలు కేంద్రంలో అమ్మిన రైతులకు అందరికీ బోనస్‌ను అందించాలని తీర్మానించారు.అనంతరం రైతు భరోసా ఐదు ఎకరాల పై ఉన్న రైతులకు కూడా ఇవ్వాలని కోరారు. అంతకుముందు సంఘం ఆదాయ, వ్యయాలను సంఘ సభ్యులకు చదివి విన్పించారు. ఈ సమావేశంలో ఎన్‌డిసిసిబి డైరెక్టర్ భూమన్న, సంఘం ఉపాధ్యక్షులు దడివే నవీన్, సంఘ సభ్యులు భూతిపురం మహిపాల్, ఎలాల భూమారెడ్డి, నాయికపు సాయన్న,ముత్యాల లక్ష్మ ణ్, బైత బాల మల్లేష్, కుంటా అశోక్ రెడ్డి, గొర్రె సత్తెమ్మ, శంకురి భూమేశ్వర్, గుర్రం గంగా సాయమ్మ, సంఘ పరిధి గ్రామ రైతులు, సోసైటీ కార్యదర్శి కాశీరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## 26న జరిగే ‘చలో హైదరాబాద్’ కార్యక్రమం వాయిదా



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :26న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కాంగ్రెస్ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రాలు అందించామని తెలిపారు. ఈ విషయంపై స్పందించి వేతనాలు పెంచటానికి కృషి చేస్తామని హామీనిచ్చారని తెలిపారు. అలాగే కోడిగుడ్లు అంగన్‌వాడీలకు ప్రభుత్వం సరఫరా చేసినట్లుగానే మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కూడా అందిస్తామని హామీనిచ్చారని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేయకండని సమస్యలు పరిష్కారం చేస్తామని, సానుకూలంగా స్పందించినందున ప్రస్తుతం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగిందని తెలిపారు.

## పోలీసుల విధులకు ఆటంకం..ఖానాపూర్ వ్యక్తిపై కేసు..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.సోమవారం పట్టణంలో అంబేద్కర్ నగర్ గ్రామ శివారులో పోలీస్ బ్లూ కోర్టు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది ఉన్న సమయంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో మొగల్పురా కాలనీవాసి మహమ్మద్ మజహార్ తన వాహనాన్ని తీసుకురాగా,పోలీస్ సిబ్బంది.అతని వాహనాన్ని తనిఖీ చేశారు.తన వాహనానికి సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో,పోలీసులు అతనిని వివరణ కోరారు.అయితే మహమ్మద్ మజహార్ పోలీసుల మాటలను పట్టించుకోకుండా వారిపై దురుసుగా ప్రవర్తించాడు,పోలీసులు అతనిని ప్రశ్నించగా ఇంకా రెచ్చిపోయి,పోలీసు విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించాడు.ఈ ఘటనపై బ్లూ కోర్ట్ పోలీసు సిబ్బందిలో ఒకరైన మేకల సుధీర్ కుమార్ అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ఆధారంగా మహమ్మద్ మజహార్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలను కలిగి ఉండాలని,వీటిని ఎప్పుడూ తమ వెంట ఉంచుకోవాలని ఆయన సూచించారు.వెహికల్‌చెకింగ్ సమయంలో పోలీసులకు సహకరించడం అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.వాహనాలకు సంబంధించిన నిబంధనలను పాటించకుండా,అనవసరంగా పోలీసులతో వాదనకు దిగితే,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను గౌరవించి,పోలీస్ సిబ్బందికి సహకరించాలని,అంతేగాక తమ భద్రత కొసం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఖానాపూర్ పోలీసులు ప్రజల రక్షణ,శాంతి భద్రతలను కాపాడే క్రమంలో ఎవరికీ భయపడకుండా తమ విధులు నిర్వహిస్తారని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

# ఎల్‌ఆర్‌ఎస్ చేసుకునే వారికి ప్రోత్సహిస్తున్న అధికారులు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**ఖానాపూర్ మండలంలోని పలు గ్రామపంచాయతీలో ఎల్.ఆర్.ఎస్(లే ఔట్ రెగ్యులరైజేషన్) చేయించుకోవాలని అధికారుల సూచన అందించారు.జిల్లా పంచాయతీ అధికారి సిపిఓ జీవరత్నం,ఎంపీడీవో సునీత,ఎంపీవో రత్నాకర్ రావు కలిసి గ్రామాల్లో ఎల్‌ఆర్‌ఎస్ గురించి అవగాహన కల్పించారు.సిపిఓ జీవరత్నం మాట్లాడుతూ చందు నాయక్ తండా,పాత తర్లపాడ్,తర్లపాడ్,మాస్కాపూర్ గ్రామాల్లో లేఅవుట్లు పరిశీలించి,లేఅవుట్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలన విజ్ఞప్తి చేశారు.మార్చి 31లోపు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .ఎల్.ఆర్.ఎస్ చేసుకునే వారి కోసం ప్రత్యేకంగా ఫోన్ కాల్స్ చేసి,వారికి వివరాలు అందించాలని అధికారులకు సూచించారు.ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా సంబందిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్ కాల్స్..



ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు మండల అధికారులు మంగళవారం ఫోన్ కాల్స్ చేస్తున్నారు.మండలంలోని కద్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో 560 దరఖాస్తులు రాగా వాటిని పరిష్కరించేందుకు ఐదుగురు గ్రామ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వీటిని పరిష్కరించేందుకు దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేయిస్తూ ఈ నెల 31 వరకు మాత్రమే అవకాశం ఉందని ఇది దాటినచో అదనపు రుసుము చెల్లించాల్సి వస్తుందని అధికారులు చెప్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సురేష్,పంచాయతీ సెక్రటరీలు సుమయ తస్కీమ్,,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..



**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా** :మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్నటువంటి ఆశా కార్యకర్తలకు భాజపా తరుపున సంఘీభావం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నయ్య మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని,అతి తక్కువ వేతనంతో పని చేస్తూ ఆరోగ్య శాఖలో కీలక పాత్ర వహిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనము ప్రసూతి సెలవులు,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి,మాజీ ఎంపిపి అడ్వాల రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ రంజిత్,మాజీ సర్పంచులు ముత్యం రెడ్డి,రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,నాయకులు పోశెట్టి,శ్రీధర్ రెడ్డి,రాజేశ్వర్,రవీందర్ గౌడ్ ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఎ బొజ్జు పటేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి..

తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మంత్రి వర్గ విస్తరణలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు అవకాశం కల్పించి,అడవుల జిల్లా ఆదిలాబాద్ కు న్యాయం చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.ఖానాపూర్ లోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ,బొజ్జు పటేల్ ను మంత్రి పదవిలోని తీసుకుంటే ఖానాపూర్ నియోజకవర్గం తో పాటు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు.బొజ్జు పటేల్ నాయకత్వంలో ఖానాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది.మంత్రి పదవి కల్పిస్తే,మరింత ప్రగతి సాధ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది.ఈ నేపథ్యంలో బొజ్జు పటేల్‌కు మంత్రి పదవి ఇవ్వడం ఖానాపూర్ ప్రగతికి కీలకం అని రాజురా సత్యం పేర్కొన్నారు.ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే,బొజ్జు పటేల్ కు మంత్రిగా అవకాశం ఇవ్వాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నారపు శంకర్,పరిమి సురేష్,కాంగ్రెస్ పార్టీ జనరల సెక్రటరీ షబ్బీర్ పాషా,మండల మైనార్టీ అధ్యక్షుడు సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలి



**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడ్ః మండల కేంద్రం లోని గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశ వర్కర్లను చాలీచాలని వేతనం ఇస్తున్నారని రోడ్డు పై ఆశ వర్కర్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆశ వర్కర్ మండల అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ చాలీచాలని వేతనం ఇస్తున్నారని 20000 వేతనం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ తదిరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిషత్ కార్యాయాన్ని జెడ్పి సిఈవో ఎల్లయ్య అకస్మాతుగా తనికి చేశారు అనంతరం రికార్డులు పరిశీలించిరు వారు మాట్లాడుతూ ఎండాకాలం సందర్బంగా నీళ్ల ట్యాంకులు పరిశుభ్రంగా చేయాలని నీళ్ల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అవారు అన్నారు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో సితారామవ్వ తదితరులు ఉన్నారు.

## గోమారంలోలో తైబజార్ వైలం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గోమారంలో జరిగే వారాంతపు సంత 202526 సంవత్సరానికి మంగళవారం ఎంపీడీఓ నాగేశ్వర్‌గప్తా ఆధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన దొంతి చందర్‌గౌడ్ రూ. లక్షా25వేలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, కార్యదర్శి కృష్ణ, నాయకులు మాధవరెడ్డి, నర్సింహారెడ్డి, కాముని శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింగ్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగరాజు, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల పరిధిలోని గూడురు గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లీం సోదరులకు ఇఫ్తార్‌విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షులు రమణాగౌడ్, ముస్లీం సోదరులు హాజరయ్యారు.

## దివ్వాంగుల బస్సుపాస్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల వికలాంగులు దివ్వాంగుల బస్సు పాస్ తీసుకోలేని పరిస్థితులలో లేకపోయినా వారే ఇంటికి వెల్లి ఇస్తామని అన్నారు బస్సుపాస్ సద్వినియోగం చేసుకోవాలి నారాయణఖేడ్ డిఎం మల్లేశయ్య అన్నారు అనంతరం రేగోడు మండలంలోని ఆయా గ్రామాల్లో బస్సు పాస్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి సూచించారు ఈకార్యక్రమంలో కండక్టర్ శేఖర్ మాణిక్యం పాల్గొన్నారు.

## అభివృద్ధి పై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** పండగలు మాత్రమే చేస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదు. అభివృద్ధి మీద దృష్టి సారించాలని బీఆర్ఎస్ నేత , మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ఎప్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు మాజీ చైర్మన్ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు మొత్తం 42 మందికి 14 లక్షల 42 వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. సిఎంఆర్ఎప్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉన్న లేకున్నా చింత ప్రభాకర్ సిఎంఆర్ఎప్ చెక్కుల మంజూరుకు కృషి అభినందనీయమన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ అబివృద్ధి చెందింది తప్ప ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. గత ప్రభుత్వంలో సంగారెడ్డి అభివృద్ధికి 75 కోట్లు నిధులు మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం 40 కోట్ల నిధులను రద్దు చేసి పట్టణ అభివృద్ధిని అడ్డుకున్నదన్నారు. స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో మంజూరు అయినా నిధులు విడుదల చేయాలని లెటర్ పెట్టిన చలనం లేదని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యే లేకున్నా కార్పోరేషన్ చైర్మన్ గా చింత ప్రభాకర్ నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారన్నారు. పండుగలు, చేసినంత మాత్రనా లీడర్ కాదు . పండుగలు చేస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదు అభివృద్ధి మీద దృష్టి సారించాలన్నారు. గత ప్రభుత్వంలో రద్దు అయినా నిధులను మంజూరు చేయించి సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదన్నారు. ముఖ్యమంత్రి చైర్మన్ జగ్గారెడ్డి ఏవరు దృష్టి పెటైన నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలన్నారు. డంపింగ్ యార్డుతో పాటు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ,ముఖ్య మంత్రి నియోజకవర్గానికి వెయ్యి కోట్లు తీసుకుపోతే సంగారెడ్డి నియోజకవర్గానికి ఎన్ని కోట్లు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో ఎమ్మెల్యే నాయకత్వంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ సమస్యల మీద ఉద్యమ బాట పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు, మండలం పార్టీ అద్యక్షులు చక్రపాణి విఠల్, కార్యదర్శి గోవర్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి విఠల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వదంతులను నమ్మొద్దు

✻ తప్పు చేసిన వారికి చట్టం శిక్షిస్తుంది




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా విరజిల్లుతుందని సిద్దిపేట ఏసిపి మధు అన్నారు. కులం,మతం, బేధం లేకుండ అందరు కలసి మెలిసి ఉండటం ముఖ్యమని ఏసిపి అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం రంజాన్, ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఎన్జీఓ భవన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఏదైన సంఘటనలు జరిగినప్పుడు కుల, మత పెద్దలు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైన సంఘటన జరిగిప్పుడు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో కొన్ని సంఘటనలు వైరల్ చేయటం మంచి పద్దతి కాదన్నారు. అలాంటి పరిణామాలు సమాజానికి మంచి పద్దతి కాదన్నారు. అన్నిమతాలను,కులాలను గౌరవించుకొని ముందుకు వెళ్లటం చాల ముఖ్యమన్నారు. తప్పు చేసిన వారికి చట్టం తప్పకుండ శిక్షిస్తుందన్నారు. యువత ఆలోచన పెంచుకొని ఆవేశాన్ని తగ్గించుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ తమ ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈకార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్. అయిత బాలరాజేశం, జనర్దాన్, ఏజాజ్ హైమద్ అత్తు ఇమామ్. యాదగిరి మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌కు ఇంజినీరింగ్ కాలేజీ మంజూరి పట్ల సంబరాలు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాదుకు ఇంజనీరింగ్ కాలేజీ మరియు కరీంనగర్‌కు లా కాలేజి మంజూరి చేస్తు సోమవారం అసె ంబ్లీలో డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమాక్ర ప్రకటించడంతో తోలుత ముఖ్యమంత్రి రేవంతురెడ్డి కి బిసి మరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడుతో పాటు కరీంనగర్ జిల్లా ఎమ్యెల్యేలు హర్షం వ్యక్తం చేస్తు ధన్యావాదంలు తెలిపారు. ఈ సందర్భంగా మంళవారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నేతలు పట్టణవాసులు అనందోత్సవాలు వ్యక్తం చేస్తు అక్కన్నపేట చౌరస్తాలో టపాసేలు పేల్చి స్వీట్లు పంపిని చేశారు. ఈ సందదర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజి కొరకు తక్షణమే 44.12 కోట్ల మంజూరి ఇచ్చిందని పేర్కోంటు కాంగ్రెస్ పాలనలో హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హుస్నాబాద్‌కు మెడికల్‌కాలేజీ, ఇంజనీరింగ్‌కాలేజి , పారిశ్రామిక కారిడార్ ఏర్పటకు అన్ని విధలా మంత్రి చోరవ చూపుతున్నారని పేర్కోన్నారు. గత పాలకుల అలసత్వం వల్ల హుస్నాబాద్ ప్రాంతం మెట్టప్రాంతాం వెనుకబడ్డ ప్రాంతమని ఏలేత్తిచూపే రోజులు రాకుండ పొన్నం ప్రభకర్‌అధ్వర్యంలో మరో రెండుఏళ్లలో నియోజకవర్గంను అభివృద్ధి పథంలో చూడబోతున్నమని అన్నారు. అతి త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేకుని మెట్టప్రాంతమైన హుస్నాబాద్‌ను సిరులసీమగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమీటి తిరుపతిరెడ్డి , వైస్ చైర్మెన్ చందు, జే ఏ సీ నాయకుడు వీరన్నయాదవ్, కాంగ్రేస్ నాయకులు చిత్తారి పద్మ, సంజీవరెడ్డి, చిత్తారి రవిందర్, డైరెక్టర్లు బిక్య, శ్రీనివాస్, బాల్‌రాజు, మరియు కాంగ్రేస్‌నాయకులు సరొజన, వీరన్న, దండి లక్ష్మి , రవిందర్, రాజిరెడ్డి, రమేశ్‌నాయక్, రాములు తదితరులు పాల్గోన్నారు.



## పదవీ విరమణ అపురూప ఘట్టం



**ప్రజాపక్షం/ మెదక్ ప్రతినిది :** పదవీ విరమణ ఒక అపురూప ఘట్టమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫసర్ గణపతి పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని యూపీఏ సాయి బాలాజీ టెంపుల్ గార్డెన్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందినా గణపతిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పడి, విద్యార్థులకు అకడెమిక్ పాటాలే కాకుండా జీవిత పాటాలు కూడా నేర్పించారని కొనియాడారు. విధి నిర్వహణలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫసర్ ప్రవీణ్ కుమార్, ఏవో అంజద్ అలీ, వినోద్, శేఖర్, మాని తదితరులు పాల్గొన్నారు.

## సభిత ప్రతిభభావంతుల స్కూల్ సందర్శన

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవాని చంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మంగళవారం రోజు సుప్రీం కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మనోన్యాయ్ పథకం 2024 లో భాగంగా సంగారెడ్డి పట్టణం నందు గల సబిత ప్రతిభ వంతుల స్కూల్‌ని సందర్శన చేయటం జరిగింది. ఈ సందర్శన లో భాగంగా జడ్జీ పిల్లల చదువుల ,ఆరోగ్య వివరాలు తెలుసుకొని వారికి కావాల్సిన న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్శన ల న్యాయమూర్తి బి.రమేష్, సబిత స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చదువుపై ఆసక్తి పెంపొందించాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలకు పాఠశాల వాతావరణాన్ని అలవాటు చేయడంతోపాటు చదువుపై ఆసక్తిని పెంపొందించాలని సిడిపిఒ శారద తెలిపారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల మధిర గాంధీనగర్ అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పాఠ్యాంశములను క్రీడల ద్వారా చెప్పడం వలన ఆసక్తిని కల్పించవచ్చని ఈసిసిడే కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను పిల్లలతో కలిపి ఆటలు ఆడిస్తూ,పాటలు పాడిస్తూ మమేకం చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు అందించాల్సిన ఆహారం,పిల్లల పెరుగుదలపై తల్లులకు అవగాహన చేశారు. బాలింతలు,గర్భవతులు సరైన పోషణ ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆటలపోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత,అంగన్‌వాడి టీచర్ విజయలక్ష్మి ,హెల్పర్ శ్రావణి తదితరులు పాల్గోన్నారు.

# విద్యతో పాటు వృత్తి విద్యలు నేర్వాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కై వృత్తి విద్యలలో నైపుణ్యం సాధించాలని మానుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. జీవన్ కుమార్ విద్యార్థులను కోరారు.మంగళవారం కళాశాలలో టైలరింగ్ లో సర్టిఫికెట్ కోర్సును ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ ప్రారంభించారు. కళాశాలలో టైలరింగ్ లో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించడానికి అవసరమైన కుట్టుమిషన్ ను పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చడం హర్షణీయమని, ట్రస్ట్ నిర్వహకులు, విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య సేవలు అభినందనీయమని ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ అన్నారు. టైలరింగ్ అనేది ఎల్లవేళలా డిమాండ్ ఉన్న కోర్స్ అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఇందిర కోరారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు కావాల్సిన చేయూత ట్రస్ట్ చేస్తున్నట్లు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం సభ్యులు వరలక్ష్మి, మేఘమాల, కుట్టు శిక్షణ రీసోర్స్పర్సన్ భాగ్యశ్రీ, ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ జి. వెంకయ్య, కోర్సు కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు రమణ, సేట్ రాం, సురేందర్ రెడ్డి, వెంకన్న, లక్ష్మి, రవి, యాకూబ్, నర్సయ్య, రమ, కొమరయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 27 వాహనాల వేలం

**ప్రజాక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కీరణ్ సమక్షంలో బహిరంగ వేలం వెయ్యబడుతుందని అధికారులు తెలిపారు.ఈ వాహనాల వేలంలో వివిధ కేసులలో అనగా నల్లబెల్లం నాటు సారాయి రహణ కేసులో పట్టుబడినటువంటి ఒక ఆటో 15 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని వేలంలో పాల్గొనేవారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో ఉంచబడినటువంటి వాహనాలు చూసి బహిరంగ వేలంలో పాల్గొనేవారు 20000 ఈఎండిగా కట్టి ఒక్కోక్క వాహనానికీ విడివిడిగా గురువారం ఉదయం 10 గంటలకు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామంచాయతీ పరిధిలో 5లక్షల రూపాయల నిధులతో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను బోల్లెపల్లి శ్రీను ఇంటి నుండి గడ్డం వెంకటయ్య ఇంటి వరకు జరుగనున్న పనులను మండల సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకత్తి స్వామి మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్‌నాయక్ మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న టాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోమ ఏపెందర్ తో కలిసి పనులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇండీయా కోపాష మాజీ వార్డు సభ్యుడు శివ గడిల నరేష్ రాజా దోమ ఉంపెందర్ మండల మల్లేష్ కత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఎప్రిల్ నుండి సన్న బియ్యం పంపిణీ

* తహసీల్దార్ రఘువీర్ రెడ్డి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎప్రిల్ నుండి ప్రారంభించనున్నందున అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగదేవ్‌పూర్ తహసీల్దార్ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తహసీలార్థర్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు నాణ్యమైన సన్న రకం బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో సిఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ఉగాధి పండుగ సందర్భంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో ఎప్రిల్ ఒకటి నుండి రేషన్ కార్డు కలిగిన ఉన్న లబ్ధిదారులకు యూనిట్‌కు ఆరు కిలోల చోప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తేలిపారు. ఈ నేల 29 వరకు మండలంలోని అన్ని రేషన్ దుకాణాలకు స్థానిక గోడౌన్‌ల నుండి బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆహార బధ్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ దుకాణాల సన్న బియ్యం పంపిణీ చేసేలా రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల ఆసోసియెషన్ మండల అధ్యక్ష, కార్యదర్శి రమేష్, అన్నపూర్ణ నర్సింలు, గౌరవ సలహాదారులు మునీర్, కృష్ణ మూర్తి, డీలర్లు లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, అనంతం, రజీత, సత్యం, బలరాం, అశోక్, శివారెడ్డి, వెంకటేష్,సంజీవులు,పధ్మ నర్సింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లిఖార్జున్‌రావు, అడిషనల్ వైద్యాధికారి సుధీర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి సిద్దార్థ్‌రెడ్డి తెలిపారు. ఉచిత కంటి పరీక్షల శిబిరంలో 45మందికి కంటి శుక్లము ఉన్నట్లుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పుష్పగిరి కంటి ఆసుపత్రివారు ఉచితంగా ఆపరేషన్ చేసి మందులు, భోజనం, రవాణా ఖర్చులు భరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, రాజన్న, రమణమ్మ, లీల్లీ డెబోరా, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రఘునాథపల్లి ఆరోగ్య ఉపకేంద్రం నిడిగొండ గ్రామంలో పనిచేస్తున్న ఆశ కార్యకర్త మహేశ్వరి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మానవతా దృక్పథంతో అధికారులు, సిబ్బంది ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరిగింది. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు సిబ్బంది, డాక్టర్స్, ఆశా కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం తరుపున మొత్తం రూ.1,33,200 కుటుంబ సభ్యులకు మహేశ్వరి భర్త అయిన యాదగిరికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు, డీఎంహెచ్‌వో మల్లిఖార్జున్‌రావులు అందజేయడం జరిగింది.

# ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా

## జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం

**ప్రజాపక్షం/హాసన్ పర్తి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా66వడివిజన్ హాసన్ పర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హాసన్ పర్తి జాతీయ రహదారిపై ప్రాణాలు పోతే పట్టించుకోరా అని ప్రశ్నిస్తూ ఫ్లెక్సీ తో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులుపెద్దమ్మ శ్రీనివాస్,మేకల హరికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలవల్లఅనేక మంది మృత్యువాతపడుతున్నారని, దీంతోఅనేక కుటుంబాలు వీధిన పడ్డాయని వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు.రోడ్డువెడల్పు విషయ మైఅధికారులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన పట్టింపు కరువైందన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిసి10 సంవత్సరాలు దాటిన ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డువెడల్పు చేసి డివైడర్ను ఏర్పాటు చేయలేదన్నారు. మున్సిపల్ అధికారులు ఎన్ హెచ్ అధికారులు ప్రభుత్వం స్పందించివెంటనేజాతీయ రహదారి వెడల్పుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఉద్యమండుధృతంచేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కా ర్యక్రమంలో దాడి.రాజుయాదవ్ దికొండ. బిక్షపతి, ఎస్టి సుధాకర్, నలిగేటి.సాంబయ్య, నల్ల. పెద్దమ్మ.సుమంత్, వేల్పుల. సాయి, క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.




# బూరుగుపల్లి గ్రామ అధ్యక్షుడిగా బందెల కనకయ్య

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బందెల కనకయ్యను నియమించారు. ఈ సందర్బంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి ,అర్బన్ అధ్యక్షుడు కొలిమి బిక్షపతి,నాయకులు బోదాసు యాదగిరి,బోదాసు సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రాధాన్యతనిస్తూ,అన్ని వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామంలోని రెడ్డి కమ్యునిటీ హాల్‌కు మంగళవారం తదుపరి పనుల కోసం హరికృష్ణ పూజ కార్యక్రమం నిర్వహించారు. రెడ్డి కమ్యునిటీ హాల్ మరమ్మతుల కోసం ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 10లక్షల రూపాయలు మంజూరి అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు రాజిరెడ్డి,నరసింహారెడ్డి,దుర్గారెడ్డి,మైపాల్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి,మాధవరెడ్డి,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని.. గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ మోసాల బారిన పడవద్దని కేయూసీ ఎస్సై రవీందర్ సూచించారు. మంగళవారం జాగృతి పోలీసు కళా బృందం వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కిట్స్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లిదండ్రులు చెప్పి విధంగా నడుచుకోవాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, సైబర్ హెల్ప్ లైన్ నంబరు 1930 గురించి తెలిపారు. గంజాయి, గుట్కా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు, దూమపానానికి దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ అధ్యక్షులు శ్రీధర్, నాగార్జునరెడ్డి, అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్స్, కళా బృందం ఇన్‌ఛార్జి ఉమెన్ ఎస్సై నాగమణి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/దుగ్గొండి:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచన మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రల బాబు సారథ్యంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగి నర్సింగరావు ఆధ్వర్యంలో రేఖంపల్లి గ్రామంలో సిఎంఆర్‌ఎఫ్ రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. రేఖంపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాంబాబుకు రూ. 60 వేలు, ఇమ్మడి కుమారస్వామికి రూ. 60 వేలు విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి కొప్పుల నర్సింహస్వామి, ఆశాల ఐలయ్య, వలిగ సురేష్, సోమిడి బిక్షపతి, పింగిలి రవి, ఆసాల రవి, వలిగే రాజేశ్వర్‌రావు, కట్టయ్య, రాజు, రాజాలు, జనార్ధన్, రాజేష్, యూత్ ప్రెసిడెంట్ పొన్నం మమ్ముటి, మహబూబబ్, మంద అజయ్, కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.